# క్లుప్తంగా

## ఉచిత దంత వైద్య శిబిరం



మోపాల్: మండలంలోని సిర్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ శీనునాయక్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో సంచార దంతవైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. పాఠశాల సిబ్బందితో పాటు 135 విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మౌత్ ఫ్రెషనర్, టూత్ పేస్టులు పంపిణీ చేశారు.

## దాడి చేసిన వారిని శిక్షించాలి



ఖలీల్‌వాడి: కోటగిరి టీచర్ మల్లికార్జున్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ధర్నా చౌక్ వద్ద స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఎస్ సిద్దిరాములు, మేకల రాజేందర్, దండు జ్యోతి, స్వప్న, న్యాయవాది రెడ్డి రాము, బంగారు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తుల పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. బాల్కొండ మండలం చిట్టాపూర్‌కు చెందిన ఏనుగు దయానంద్‌రెడ్డి ఆర్థిక సహాయంతో పాఠశాల క్రీడాకారులకు రూ.50వేల విలువైన క్రీడా దుస్తులు, క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ వాలీబాల్ క్రీడాకారిణి అయిల అఖిలను సత్కరించారు. సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ రిత్విక్, ఎంపీటీసీ ఎస్ గంగారెడ్డి, హెచ్ఎం మధుసూదన్ రెడ్డి, పీఈటీ గడ్డం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని సుభాష్‌నగర్ శ్రీ జ్ఞాన సరస్వతి సంగీత నృత్య పాఠశాలలో గురువారం నాద బ్రహ్మ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ భాష సాంస్కృతిక శాఖ కార్యదర్శి మామిడి హరికృష్ణ ఆదేశాలతో ఈ వేడుకలు నిర్వహించారు. నృత్య పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, టీచర్లు అనిత, స్వప్న రాణి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బూత్ కమిటీల నియామకం



జక్రాన్‌పల్లి: మనోహరాబాద్, కలిగోట్ గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ బూత్ కమిటీలను నియమించారు. పార్టీ మండల అధ్యక్షుడు నట్ట బోజన్న ఆధ్వర్యంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంచాల విమల, జెడ్పీటీసీ సభ్యురాలు పాట్కురి తనూజారెడి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు రొడ్డ గంగాధర్, కాటిపల్లి చేతనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### రావుట్లలో..

సిరికొండ: మండలంలోని రావుట్లలో బీఆర్ఎస్ బూత్ కమిటీలను గురువారం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాజన్న, ఉపసర్పంచ్ రఘువాస్, నేతలు రాజన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆయిల్ పాం సాగుపై అవగాహన



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం తిర్మన్‌పల్లిలో గురువారం ఆయిల్ పాం సాగుపై మండల వ్యవసాయాధికారి హీరా జాదవ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాతూరి వరప్రసాద్‌కు చెందిన 3 ఎకరాల ఆయిల్ పాం తోటను పరిశీలించారు. రైతులకు అక్కడ సాగు అవుతున్న ఆయిల్ పాం తోటను చూపిస్తూ పంట సాగుపై అవగాహన కల్పించారు.

# వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలో స్వామి వివేకానంద జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వివేకానందుని బాటలో యువత నడుచుకోవాలని ప్రముఖులు సూచించారు. భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని పలువురు కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్

## యువతరానికి రోల్‌మోడల్



ర్యాలీని ప్రారంభిస్తున్న బస్వా, ధన్‌పాల్

సుభాష్‌నగర్: యువతరానికి, రాబోయే తరాలకు వివేకానందుడు స్ఫూర్తి అని, స్వామి వివేకానందుని సూక్తులు నేటికీ ఎందరెందరినో ప్రభావితం చేస్తున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో యంగ్ ఇండియా రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద జెండా ఊపి ర్యాలీని వారు ప్రారంభించారు. పార్టీ కార్యాలయం నుంచి పులాంగ్, వర్ని చౌరస్తా మీదుగా గాజుల్‌పేట్‌లోని స్వామి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.



తెయూ పరిపాలనా భవనంలో వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ, అధ్యాపకులు



ధర్పల్లిలో.. ఎంపీపీ నల్ల సారిక



ఇందూరు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



నగరంలోని వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బిగాల, మేయర్



చీమన్‌పల్లిలో..



పడకల్‌లో ..



భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యువ భారత్ ఆధ్వర్యంలో..



నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్‌లో..



నగరంలోని జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



మంచిప్ప ప్రభుత్వ పాఠశాలలో స్వామి వివేకానంద ఫర్ యూత్ పుస్తకాన్ని పంపిణీ చేస్తున్న ఎస్సై మహేష్



ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

## సంక్రాంతి వేడుకలు

అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని పలు పాఠశాలల్లో గురువారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. సంక్రాంతి పండగ విశిష్టతను గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులు గాలి పటాలను ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నగరంలోని సెయింట్ జేవియర్స్ పాఠశాలలో..



సిద్ధార్థ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు



జీఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం..




సిరికొండ: కిడ్స్‌పార్క్ పాఠశాలలో భోగి మంటలు

## పాలన చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు

- ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్
- బీఆర్ఎస్‌లో చేరిన దూస్‌గాం ముదిరాజ్ కులస్తులు



బాజిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ముదిరాజ్‌లు

డిచ్‌పల్లి: సీఎం కేసీఆర్ జనరంజక పాలన చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. గురువారం దూస్‌గాం గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు, బీజేపీ యూత్ నాయకులు పలువురు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారి మెడలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ మోసపూరిత పార్టీ అని, అందుకే ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువా, పుష్పగుచ్ఛంతో ముదిరాజ్ కులస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, పార్టీ మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దండుగుల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ చైర్మన్‌ను కలిసిన రూరల్ మండల ప్రజాప్రతినిధులు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండల ప్రజాప్రతినిధులు బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బాజిరెడ్డిను కలిసిన వారిలో వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, నాయకులు బానోత్ ప్రేమ్ నాయక్, గోపాల్‌రెడ్డి, గుండారం సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్, సర్పంచ్‌లు ఉన్నారు.

## అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



ఇందల్వాయి: కంటి వెలుగు కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీపీ రమేష్ నాయక్ మాట్లాడుతూ.. ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రం వైద్యుడు సంతోష్‌కుమార్, హెచ్ఈవో శంకర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: గ్రామాల్లో కంటివెలుగు–2 పరీక్షలు నిర్వహించేందుకు వచ్చే వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని మండల ఆరోగ్య విస్తరణాధికారి(హెచ్ఈవో) వై.శంకర్ కోరారు. గురువారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు నేతృత్వంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

## మొక్కల పెంపకంలో సర్పంచ్

నిజామాబాద్ సిటీ: నర్సరీలో మొక్కలు నాటే పనులకు కూలీలు రాకపోవడంతో ఓ సర్పంచ్ వారి స్థానంలో పని చేయాల్సి వచ్చింది. గ్రామంలోని నర్సరీలో మొక్కలు పెంచే లక్ష్యం వెనుకపడద్దని ఆ సర్పంచ్ ప్రతి మొక్క పెరగాలని భావించి కూలీ పనులకు కూలీలు రాకున్నా తానే వారు చేయాల్సిన పనులను చేసింది. నిజామాబాద్ రూరల్ మండలం గాంధీనగర్ నర్సరీలో రానున్న వర్షాకాలంలో మొక్కలు పెంచేందుకు బ్యాగ్‌లు ఫిల్లింగ్ చేశారు. ఈ బ్యాగ్‌లో విత్తనాలు వేసి మొక్కలు పెంచుతున్నారు. ఈ బ్యాగ్‌లలో ప్రతిరోజు రెండు పూటల నీళ్లు పట్టాల్సిన కూలీలు రెండురోజులుగా రావటం లేదు. దాంతో రోజుకు రెండు గంటల పాటు నర్సరీలో ప్రతి మొక్కకు నీళ్లు పోసి సర్పంచ్‌గా తనవంతు బాధ్యత నిర్వర్తించారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరంలోని ఆదర్శ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆదర్శ మున్నూరుకాపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఖానాపూర్ గంగాధర్, లక్ష్మీనారాయణ, కోశాధికారి అయిటి శంకర్, నుడా డైరెక్టర్ ఆలూరు రాజేశ్వర్, ప్రతినిధులు ఆలూరు అశోక్, అబ్బాపూర్ రవీందర్, తోట నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీలో పలువురికి సన్మానం



నిజామాబాద్‌నాగారం: జెడ్పీ కార్యాలయంలో గురువారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ మహమ్మద్ అమీర్, ఫుడ్స్ చైర్మన్ మేడె రాజీవ్ సాగర్‌లను శాలువ, పుష్పగుచ్ఛాలతో జెడ్పీచైర్మన్ విఠల్‌రావు ఘనంగా సన్మానించారు. అలాగే జిల్లాకు చెందిన డాక్టర్లు మహమ్మద్ రషీద్, ఫరీదా బేగంల పిల్లలైన అలీనా మెహరీన్ నేపాల్‌లో జరిగిన అండర్–16 యోగ చాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించాడు. మహమ్మద్ అఫ్రాసుద్దీన్ షాజ్ నేపాల్‌లో జరిగిన అండర్–12 ఇంటర్నేషనల్ ఖోఖో చాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన సందర్భంగా వారు ఘనంగా సన్మానించారు.

## అలిశెట్టి ప్రభాకర్‌కు నివాళి

సిరికొండ: సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో అలిశెట్టి ప్రభాకర్ 67వ జయంతి, 30వ వర్ధంతిని, స్వామి వివేకానంద జయంతిని గురువారం నిర్వహించారు. ప్రభాకర్, వివేకానంద చిత్రపటాలకు ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రాక్రేను కలిసిన జిల్లా నేతలు



హైదరాబాద్ గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మానిక్‌రావ్ రాక్రేను కలిసిన కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కేశ వేణు, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి

## హెచ్‌ఎం, ఎంఈవోలను సస్పెండ్ చేయండి



డీఈవోకు వినతి పత్రం ఇస్తున్న నేతలు

నిజామాబాద్‌అర్బన్: కోటగిరి ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం, ఎంఈవోలను సస్పెండ్ చేయాలని గురువారం వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న హెచ్‌ఎం, ఎంఈవోలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు రఘురాం, నరేందర్, నాగరాజ్ రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఉద్దేశపూర్వకంగా అన్యమత ప్రచారం చేస్తున్నాడని, దేవుళ్లను కించపరుస్తున్నాడనే నెపంతో కొంతమంది అవమానకరంగా హింసించారని పేర్కొన్నారు. చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకొని క్షమాపణ చెప్పించుకోవడం, మానసికంగా హింసించడం సహించరాని విషయమన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సుబోధ్ చరణ్ మహేష్ జవహర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో పనులు పూర్తి చేయాలి



మార్కెట్ నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నిజామాబాద్‌నాగారం: నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి వేగంగా పూర్తి చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలో జరుగుతున్న పనులను ఎలక్ట్రిక్ వాహనంపై పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఖలీల్‌వాడిలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే అహ్మదిబజార్‌లో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ పనుల్లో వేగం పెంచాలన్నారు. వర్నిరోడ్, ఖిల్లా రోడ్, అర్సపల్లి, దుబ్బాలోని వైకుంఠ ధామాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూకిరణ్, మున్సిపల్ కమిషనర్ చిత్రామిశ్రా, నుడాచైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

### దళితులకు అండగా ఉంటా..

నగరంలో ఉన్న దళితులకు అండగా ఉండి సమస్యలు పరిష్కారిస్తానని ఎమ్మెల్యే అన్నారు. గురువారం అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నగరంలోని 5 దళిత సంఘాల కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం ఒక్కో సంఘానికి రూ 7.20 లక్షల చొప్పున రూ. 36 లక్షల సీడీపీ నిధుల మంజూరు పత్రాలను అందజేశారు.

### ఎస్‌హెచ్‌వో మమతపై ఫిర్యాదు

ఖలీల్‌వాడి: నగర ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో మమత విధులకు హాజరు కావడం లేదని, సిబ్బందిని వేధింపులకు గురిచేస్తుందని ఉమ్మడి నిజామాబాద్ తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ యూనియన్ నేతలు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తాను గురువారం కలిసి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో మమత విధులకు గైహాజరై మళ్లీ విధులకు వచ్చినట్లు సంతకాలు చేసి పూర్తిస్థాయి వేతనాన్ని తీసుకుంటున్నట్లు ఆరోపించారు.

## నియామకం..

నిజామాబాద్‌నాగారం: భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షుడు వనం మహేందర్ గురువారం భీమ్ ఆర్మీజిల్లా అధ్యక్షుడు సంజీవ్‌కు రాష్ట్ర సెక్రెటరీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సంజీవ్ మాట్లాడుతూ భీమ్ ఆర్మీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 56,400 | వెండి (కిలో) | 69,000 |
| 22 క్యారెట్స్ | 51,985 | | |

– నిజామాబాద్ బిజినెస్

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 6 | 10 | క్యాప్సికం | 30 | 50 |
| బెండకాయ | 50 | 70 | గాజరుగడ్డ | 25 | 30 |
| జీరకాయ | 50 | 70 | పచ్చిమిర్చి | 35 | 50 |
| దొండకాయ | 30 | 50 | దోసకాయ | 15 | 30 |
| బీర్నీసుకాయ | 25 | 40 | ఆలుగడ్డ | 20 | 35 |
| కాకరకాయ | 20 | 40 | గోబిగడ్డ | 10 | 20 |
| వంకాయ | 15 | 30 | గోబిపువ్వు | 20 | 30 |
| పాలకూర | 20 | 40 | బీట్‌రూట్ | 20 | 40 |
| మెంతికూర | 30 | 50 | గోరు చిక్కుడు | 50 | 70 |
| కొత్తిమీర | 20 | 40 | చిక్కుడుకాయ | 40 | 60 |
| పుదీనా | 40 | 60 | | | |

– ఇందూరు

### మాంసం ధరలు (రూ.)

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్సెడ్ | 220 |
| | | లైవ్ | 180 |
| స్కిన్‌లెస్ | 260 | మటన్ | 750 |

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్




ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్–1– వాల్తేరు వీరయ్య– 10.00,1.10,4.20 7.20,10.25
స్క్రీన్–2–వాల్తేరు వీరయ్య–10.25,4.15,4.35 7.25,10.50
స్క్రీన్–3–వీరసింహారెడ్డి –10.00,1.10,4.15 7.20,10.25
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్–1–వాల్తేరు వీరయ్య –9.30,12.50,4.10 7.30,10.50
స్క్రీన్–2–వాల్తేరు వీరయ్య –9.00,12.20,3.40 7.00,10.20
స్క్రీన్–3–వీరసింహారెడ్డి–9.00,12.30,4.00, 7.30,11.00
స్క్రీన్–4– వీరసింహారెడ్డి–9.40,4.20
తెగింపు–1.10,7.50,11.00
దేవి – వీరసింహారెడి
నటరాజ్ – తెగింపు
లలితామహల్ – వాల్తేరు వీరయ్య
శ్రీదేవి – ధమాకా
విజయ్ – వాల్తేరు వీరయ్య